## దాడులకు ఉద్యమకారులు భయపడరు

- శాసనమండలిలో బీఆర్‌ఎస్ పక్ష నేత మధుసూదనాచారి

శాయంపేట, జనవరి 11: కాంగ్రెస్ దాడులకు ఉద్యమకారులు భయపడరని శాసనమండలిలో బీఆర్‌ఎస్ నేత సిరికొండ మధుసూదనాచారి హెచ్చరించారు. శాయంపేటలో శనివారం రాత్రి సీనియర్ జర్నలిస్టు బాల్నే తిలక్‌బాబు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. భువనగిరి బీఆర్‌ఎస్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. బీఆర్‌ఎస్ అంటేనే ఉద్యమకారులని, ఉద్యమంలో ఎన్నోసార్లు లాఠీ దెబ్బలు తిన్నామని గుర్తుచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం హామీలు నెరవేర్చేవరకూ తాము పోరాడుతూనే ఉంటామని స్పష్టంచేశారు. ఫార్ములా ఈ-కారు రేసులో ఎక్కడా అవినీతి జరగలేదని, కేవలం కుట్రతోనే కేటీఆర్‌ను జైలుకు పంపాలని రేవంత్‌రెడ్డి కక్షగట్టారని మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకపోతే తగిన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## బీఆర్‌ఎస్ ఆఫీసుపై దాడి గర్హనీయం

- బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్, జనవరి 11 (నమస్తేతెలంగాణ): భువనగిరిలో బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంపై దాడి గర్హనీయమని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం బీఆర్‌ఎస్ నేతలు తుంగ బాలు, ఫయాజ్‌తో కలిసి మాట్లాడారు. దాడికి బాధ్యులైన కాంగ్రెస్ గూండాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతగాకే బీఆర్‌ఎస్ నాయకులు, కార్యాలయాలపై దాడులకు ఉసిగొల్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే కేటీఆర్, అల్లు అర్జున్‌పై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. రైతుభరోసా, రుణమాఫీ అమలులో విఫలమైన ప్రభుత్వం.. ప్రజల దృష్టిని మళ్లించేందుకే రోజుకో పొలిటికల్ డ్రామాను తెరపైకి తెస్తున్నదని తుంగ బాలు దుయ్యబట్టారు.

## నిందితులకు రాచమర్యాదలా?

**‘భువనగిరి’ దాడి ఘటనలో పోలీసుల తీరుపై విమర్శలు**

యాదాద్రి భువనగిరి, జనవరి 11 (నమస్తే తెలంగాణ): యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్‌ఎస్ కార్యాలయంపై దాడి చేసిన నిందితులకు పోలీసులు రాచమర్యాదలు చేసిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా నిందితులను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్లకు తరలించేటప్పుడు వాహనంలోని మధ్య సీట్లో కూర్చోబెడతారు. కానీ, భువనగిరి పోలీసులు మాత్రం.. దాడిలో కీలకభూమిక పోషించిన నిందితుడు ఎన్‌ఎస్‌యూఐ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపంగ చందును ముందుసీట్లో కూర్చోబెట్టారు. రేవంత్‌రెడ్డిని విమర్శించినందుకే బీఆర్‌ఎస్ ఆఫీస్‌పై దాడి చేశామని సదరు వ్యక్తి వీడియో తీస్తూ హెచ్చరిస్తున్నా పోలీసులు అడ్డుకోలేదు. దాడికి పాల్పడిన యూత్ కాంగ్రెస్ నేతలపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన పోలీసులు రాత్రి 8 గంటలకే స్టేషన్ బెయిల్‌పై విడుదల చేసినట్టు తెలిసింది. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసినట్టు విశ్వసనీయ సమాచారం.



## నల్లగొండ రైతు మహాధర్నా వాయిదా

**పండుగ నేపథ్యంలో నిర్ణయం.. బీఆర్‌ఎస్ జిల్లా నేతల వెల్లడి**

నల్లగొండ ప్రతినిధి, జనవరి 11(నమస్తే తెలంగాణ) : నల్లగొండలో ఆదివారం తలపెట్టిన బీఆర్‌ఎస్ రైతు మహాధర్నాను సంక్రాంతి నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్టు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సంక్రాంతి తర్వాత మహాధర్నా జరుగుతుందని, కార్యక్రమానికి కేటీఆర్ హాజరవుతారని చెప్పారు. కాంగ్రెస్ ప్రజల దృష్టిని మళ్లించే కుట్ర చేస్తున్నదని, లగచర్ల, హైడ్రా, మూసీ వంటి అంశాల్లో ప్రజల పక్షాన కేటీఆర్ నిలబడి కొట్లాడడాన్ని సహించలేని రేవంత్‌రెడ్డి సర్కార్ కేసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నదని చెప్పారు.



ఎల్కేశ్వరంలో రైతులతో మాట్లాడుతున్న మధుసూదనాచారి, పుట్ట మధు



భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సూరారం శివారులోని పత్తి చేను మీదుగా ట్రెంచ్ పనులను చేపట్టేందుకు అధికారులు సిద్ధం చేసిన జేసీబీ

# భూములు గుంజుకుంటే ఊరుకోం

- చిన్నకాళేశ్వరం భూనిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇవ్వాలి
- రైతులకు అండగా పోరాడుతాం
- మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ
- ఎల్కేశ్వరం, సూరారంలో పర్యటన

మహదేవపూర్, జనవరి 11 : రైతుల భూములను బలవంతంగా గుంజుకుంటే ఊరుకునేది లేదని శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి హెచ్చరించారు. మెరుగైన పరిహారం ఇవ్వకుండా భూములు తీసుకుంటే రైతుల గతేంటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఎల్కేశ్వరం, సూరారం గ్రామాల్లో పర్యటించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా భూములు కోల్పోతున్న బాధిత రైతులతో మాట్లాడారు. పరిహారం చెల్లించకుండా రైతుల భూములలాక్కొని చేపట్టిన కెనాల్ ట్రెంచ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామాల్లో ఎంత మేర భూములు కోల్పోతున్నారు.. ఎంతమంది రైతులకు పరిహారం అందలేదనే విషయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిరికొండ మాట్లాడుతూ.. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో రైతుల భూములను పోలీస్ బందోబస్తుతో అక్రమంగా లాక్కొని పనులు చేపట్టడం దారుణమని అన్నారు. రైతులకు కనీసం సమాచారం ఇవ్వకుండా కెనాల్ ట్రెంచ్ పనుల కోసం పంటలను ధ్వంసం చేయడమేంటని మండిపడ్డారు. ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించడంతోపాటు ధ్వంసమైన పంటలకు సైతం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారని, కాళేశ్వరం ప్రాజెక్టులో భూములను కోల్పోయిన రైతులకు తగిన విధంగా న్యాయం చేశామని గుర్తుచేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ముందుకు సాగారని, రైతుల కళ్లల్లో ఆనందం కోసం నిరంతరం శ్రమించిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నదని విమర్శించారు. ఎన్నికల సమయంలో చిన్నకాళేశ్వరం ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు మెరుగైన పరిహారం చెల్లిస్తామని మ్యానిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలో వచ్చిన తర్వాత మరిచిపోయిందని మండిపడ్డారు. చిన్నకాళేశ్వరం భూనిర్వాసితులకు తగిన న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో అధికారులు, కాంగ్రెస్ నాయకులు రైతులను, ప్రజలను అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రైతులకు పరిహారం ఎక్కువ ఇప్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అధికారంలోకి రాగానే విస్మరించారని మండిపడ్డారు. పరిహారం రాలేదని బాధిత రైతులు రోదిస్తున్నా మంత్రి శ్రీధర్‌బాబు కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. న్యాయం జరిగే వరకు బాధిత రైతుల పక్షాన బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని స్పష్టంచేశారు.

# రైతుబంధు వృథా అని నిరూపిస్తరా?

- 25వేల కోట్లు వృథా అని ఎట్లంటరు
- మంత్రివర్గ కమిటీ ఏంతేల్చింది
- సీఎం ఊళ్లో అనర్హుల పేర్లు చెప్తరా!
- కాంగ్రెస్‌కు బీజేపీ కాపలా
- రైతుకు సాయం..దేశ సహకారమే
- బీఆర్‌ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట రూ.25 వేల కోట్లను వృథాచేసిందన్న కాంగ్రెస్ నేతల ఆరోపణలపై బీఆర్‌ఎస్ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. అంటే మూడొంతుల మంది రైతులను దొంగలుగా చిత్రీకరిస్తారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపైనే వేసిన మంత్రివర్గ ఉపసంఘం ఏడాదిలో ఏం తేల్చిందని ప్రశ్నించారు. ‘సీఎం, డిప్యూటీ సీఎం స్వగ్రామాల్లో అనర్హులకు రైతుబంధు అందిందని నిరూపిస్తరా? అని నిలదీశారు. ప్రభుత్వం వద్ద అన్ని లెక్కలున్నయ్, ఎందుకు బయట పెట్టడం లేదు? ఎలుకలున్నాయని ఇల్లు తగలబెడ్తరా? రైతు భరోసా అమలు చేయడం చేతగాక కాంగ్రెస్ నేతలు రైతుల మీద నిందలు వేస్తున్నారు’ అని నిరంజన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ తెలంగాణభవన్‌లో శనివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందంతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం ప్రజలను కాకా పట్టిన కాంగ్రెస్.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ధోకా చేస్తున్నదని విమర్శించారు. రైతుకు సాయం చేయడం అంటే దేశ సౌభాగ్యానికి సహకారం అందించడమేనని చెప్పారు. బీఆర్‌ఎస్ పాలనలో 11 విడతల్లో రైతుబంధు కింద 73 వేల కోట్లను రైతులకు అందించిందని గుర్తుచేశారు. అన్నం పెట్టే రైతు యాచించే స్థితిలో ఉండొద్దని, దేశానికే ఆదర్శంగా నిలిచేలా రైతుబంధు పథకాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టారని గుర్తుచేశారు.

### వ్యవసాయరంగంపై కుట్ర

తెలంగాణలో ప్లాన్ ప్రకారం వ్యవసాయాన్ని దెబ్బతీసే కుట్ర జరుగుతున్నదని నిరంజన్‌రెడ్డి అనుమానం వ్యక్తంచేశారు. మొన్నటి దాకా గుట్టలు, రాళ్లు, డిజిటల్ సర్వే, ఐటీ అంటూ సాకులు చెప్పి, ఇప్పుడు అందరికీ ఇస్తామంటూనే మరోవైపు కలెక్టర్లపై కోతల భారం నెట్టారని మండిపడ్డారు. ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదైనా, సాగునీటి నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యుత్తు సరఫరా అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలికి ముల్లుగుచ్చుకోకుండా బీజేపీ కాపాడుతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్‌కు నొప్పి లేస్తే ఢిల్లీలో బీజే పీ మందు తయారు చేస్తున్నదని ఎద్దేవాచేశారు. ఎంఐఎం నేడు కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తుంటే.. బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు.


## కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

### శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439



| వధువు కావలెను | వరుడు కావలెను |
|---|---|
| ★రెడ్డి:37 Yrs, 5'11", MS, USA, SWE, 150K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★ రెడ్డి:36 Yrs, 5'4", MS, SWE, USA, Govt. Employ, 65K P/A తగిన USA తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★కమ్మ:44 Yrs, 5'8", B.Tech, MBA SWE, 23 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★కమ్మ:35 Yrs, 5'7", B.Tech, SWE, 75,000/- PM గల వధువుకి తగిన USA వరుడు కావలెను. 7207930999 |
| ★కాపు:37 Yrs, 5'7", M.Tech, SWE, 24 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★కాపు:34 Yrs, 5'1", B.Tech., Pvt. Job, 50,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★మున్నూరుకాపు:35 Yrs, 5'8", MS (UK), SWE, Hyd, 14 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★మున్నూరుకాపు:30 Yrs, 5'6", MS, USA, (Pursuing) వధువుకు USA, India తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★విశ్వబ్రాహ్మిణ్:44 Yrs, 6 Ft, M.Pharmacy, Ph.D., Professor గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★విశ్వబ్రాహ్మణ:30 Yrs, 5'4", B.Tech, SWE, 25 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★పద్మశాలి:35 Yrs, 5'8", B.Tech, Central Govt. Job వరుడికి తగిన వధువు కావలెను. 9010051444 | ★పద్మశాలి:35 Yrs, 5'4", MS, CANADA (P.R), 70K P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444 |
| ★గౌడ్స్: 32 Yrs, 6 Ft, B.Tech, Business, Hyd, వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★గౌడ్స్:41 Yrs, 5'2", MBA SWE, 20 Lakhs P/A వధువుకు USA, India వరుడు కావలెను. 9701960229 |
| ★యాదవ: 39 Yrs, 5'7', MBBS, MD, Doctor వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★యాదవ్: 30 Yrs, 5'5", MBBS, MD, Doctor వధువుకు Doctor వరుడు కావలెను. 7207930999 |
| ★ క్షత్రియ: 32 Yrs, 5'9", B.Tech., SWE,10 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999 | ★ముదిరాజ్: 30 Yrs, 5'7", B.Tech, Pvt. Job, 30,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444 |
| ★వైశ్య:30 Yrs, 5'8",B.Tech, Business, Hyd, Well Settled Family, వరునికి తగిన వధువు కావలెను. 9248064777 | ★CASTE NO BAR: 55 Yrs, 5'3", BA, Govt. Job, Hyderabad 1,30,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777 |

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857



KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD CAMPUS
Aziz Nagar I Bowrampet

## సృజనాత్మక ఆవిష్కరణలు, పరిశోధనలు, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌తో...

# ప్రగతి పథంలో కె.ఎల్ హైదరాబాద్ క్యాంపస్

GBS GLOBAL BUSINESS SCHOOL
KONDAPUR - HYDERABAD

- ఆధునిక సాంకేతిక విద్యా విధానంతో విద్యార్థుల ఆశయాలకు బాసటగా విద్యా ప్రణాళిక...
- విద్యార్థుల్లో నైపుణ్యం, సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంగా “45 వసంతాల” కేఎల్ విద్యా సంస్థ




- అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
- విద్యార్థులకు అనువైన విద్యావిధానం.
- 1200 మంది అధ్యాపక బృందం, Ph.D. పూర్తి చేసుకుని అనుభవజ్ఞులైన 650 మందికి పైగా ప్రొఫెసర్స్.
- 100 ఎకరాల సువిశాలమైన, పచ్చదనంతో నిండిన ఆహ్లాదకరమైన క్యాంపస్.
- విద్యార్థులకు అందుబాటులో ఇండోర్ స్టేడియం, క్రీడా మైదానాలు.


ఇంజినీరింగ్ ట్రెండ్ మారింది... సాంకేతిక విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదు... తమలోని ప్రతిభను ప్రపంచానికి చాటి అత్యున్నత స్థానాలకు చేరుకోవాలనే ఆలోచన విద్యార్థుల్లో నాటుకుపోయింది. తమలోని సృజనాత్మకతను తెలియజేసేందుకు విద్యార్థులు పోటీపడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ఆశలు, ఆశయాలకు వెన్నుదన్నుగా ఉంటూ ప్రోత్సహిస్తున్నారు. మరోవైపు యావత్ ప్రపంచం సాంకేతికంగా శరవేగంగా దూసుకెళ్తోంది. అన్ని రంగాల్లో సాంకేతిక విజ్ఞానాన్ని అనుసంధానం చేయటంతో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఉన్నత సాంకేతిక విలువలు, సృజనాత్మకత, నైపుణ్యం, కమ్యూనికేషన్ సామర్థ్యం ఉన్న విద్యార్థులకు అత్యధిక ప్యాకేజీలు ఇచ్చి ప్లేస్‌మెంట్స్ ఇచ్చేందుకు ఏమాత్రం సంశయించడం లేదు.



అటువంటి విద్యార్థులకు ప్రీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్ ఇచ్చి, ఇంటర్న్‌షిప్ ద్వారా శిక్షణ ఇచ్చి వారి కంపెనీలలోకి ఆహ్వానిస్తున్నాయి. ఒక్క సాఫ్ట్‌వేర్ రంగంలోనే కాకుండా అన్ని కార్పొరేట్ కంపెనీలు ఈ తరహా విధానాన్ని అవలంభిస్తుండడంతో ఇంజినీరింగ్ విద్య నూతన ఒరవడితో పరుగులెడుతోంది.

### క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, పరిశోధనలకు స్వర్గధామంలా “కేఎల్” విద్యా విధానం


ఇంటర్ తరువాత ఇంజినీరింగ్ విద్య ద్వారా తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని తల్లిదండ్రులు ఆశిస్తారు. అయితే ఇంజినీరింగ్ పూర్తి చేస్తేనే విద్యార్థులకు అత్యుత్తమ అవకాశాలు రావు. వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకోవడంతో పాటు తమ మేధస్సును, నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ నాయకత్వ సామర్థ్యాన్ని అలవర్చుకోవాలి. అన్ని రంగాల్లో నైపుణ్యంతో పాటు నిష్ణాతులైన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో మెరుగ్గా రాణించి అత్యున్నత స్థాయికి చేరుకుంటారు. ఇదే ప్రధాన లక్ష్యంతో కేఎల్ విద్యా సంస్థ పటిష్టమైన విద్యా విధానాన్ని, ప్రణాళికను అమలుచేస్తోంది. ఇంజినీరింగ్ విద్యలో చేరిన విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచే కమ్యూనికేషన్ సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకునేలా ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. ప్రముఖ కార్పొరేట్ కంపెనీల ఆధ్వర్యంలో సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తుంది. మొదటి సంవత్సరంలో ఇంజినీరింగ్‌లో ఏ బ్రాంచి ఎంచుకున్నా అందరికీ ఒకే రకమైన విద్యా బోధన జరుగుతుంది. తద్వారా ఇంటర్ తరువాత ఇంజినీరింగ్ కోర్సుల కోసం వచ్చే విద్యార్థులకు బోధనాంశాలపై పూర్తి అవగాహన కలగటంతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానంపై కూడా మెళకువలు తెలుస్తాయి. ఏ ఇంజినీరింగ్ బ్రాంచి ఎంచుకున్నా కంప్యూటర్ పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండటంతో క్షేత్ర స్థాయిలో సాంకేతికతను ఎంత వరకు వినియోగించవచ్చనే విషయంపై వారికి స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది. రెండవ సంవత్సరం నుంచి విద్యార్థులు వారు ఎంచుకున్న బ్రాంచితో పాటు ఏ బ్రాంచికి చెందిన ప్రత్యేక సబ్జెక్ట్ ఎంచుకోవచ్చు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం కె ఎల్ విద్యా సంస్థలో అందుబాటులో ఉంటుంది. ఇంజినీరింగ్ విద్యలో మూడవ, నాల్గవ సంవత్సరాలు అత్యంత ప్రధానమైనవి. ఈ రెండు సంవత్సరాల కాలంలో విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణతో పాటు ప్రముఖ కంపెనీలలో 6 నెలల పాటు వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్ శిక్షణ ఉంటుంది. వీటికి సమాంతరంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ జరుగుతాయి. ఒక్కొక్క విద్యార్థి మూడు, నాలుగు కంపెనీలకు సైతం ప్లేస్‌మెంట్స్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ప్యాకేజీ ఆధారంగానే కాకుండా తనకు నచ్చిన కంపెనీకి విద్యార్థులు అంగీకారం చెప్పవచ్చు.





క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కోసం శిక్షణ, ఇంటర్న్‌షిప్, ప్లేసెమెంట్స్ ఇవన్నీ ఒక భాగమైతే తమ సృజనాత్మకతతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే వారికి పరిశోధనలతో శాస్త్రవేత్తలుగా ప్రతిభ కనబరచుకోవాలనుకునే విద్యార్థులకు సైతం కేఎల్ విద్యాసంస్థ పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తుంది. సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇన్‌క్యూబేషన్ కేంద్రం ద్వారా ఔత్సాహిక పారిశామికవేత్తలుగా ఎదగాలనుకునే విద్యార్థులకు సాంకేతిక, ఆర్థిక సహకారాలను అందిస్తుంది. వీటన్నింటితో పాటు యూనివర్శిటీలో జరిగే పరిశోధనలు, పరిశోధనా కేంద్రాల గురించి తప్పనిసరిగా చెప్పుకోవాలి. ఇక్కడ నిరంతరం అనేక పరిశోధనలు జరుగుతూనే ఉంటాయి. భారత రక్షణ అభివృద్ధి సంస్థ - డీఆర్‌డీవో, ఇస్రో, భారత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి సంస్థ వంటి ప్రతిష్ఠాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన పరిశోధనా ప్రాజెక్టులతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలకు చెందిన పరిశోధనలు సైతం ఇక్కడ జరుగుతూ ఉంటాయి. ఈ పరిశోధనల్లో ప్రొఫెసర్లతో పాటు విద్యార్థులు కూడా పాల్గొంటారు. మైక్రోసాఫ్ట్, టీసిఎస్, సిస్కో వంటి ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలకు చెందిన ఎక్స్‌లెన్స్ కేంద్రాలు కూడా కేఎల్ యూనివర్శిటీలో ఉన్నాయి. ఈ కేంద్రాలలో ఆయా కంపెనీలకు చెందిన సాఫ్ట్‌వేర్ నిపుణులు విద్యార్థులకు శిక్షణ ఇస్తారు.








DIRECTOR OF ADMISSIONS
949 036 1111

**ఇంజినీరింగ్ కోర్సులు**
B.Tech with 50 Specialiations
- CSE (Computer Science Engineering)
- ECE (Electronics and Communication Engineering)
- AI & DS (Artificial Intelligence and Data Sciences)
- CSIT (Computer Science & Information Technology)

**డిగ్రీ & PG ప్రోగ్రామ్స్**
◆BBA ◆BCA ◆B.COM (ACCA)
◆B.SC Animation & Gaming
◆MBA ◆MCA

For More Details




For More Details : Contact : ADMISSIONS HELP DESK - Telangana
9550344777 I 9010150111 I 9133925000 I 9133926000 I 7997995708 I 7997998382 I 7997998380 I 7997995718 I 9154967918
ADVERTISEMENT